కలెక్టరేట్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

కలెక్టరేట్‌లో మహిళా అధికారులు, ఉద్యోగులకు సత్కారం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 5: జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా అధికారులను, ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, డీఈఓ విజయకుమారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థితికి చేరేలా తీర్చిదిద్దాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్జేడీ విజయలక్ష్మి

ఉప్పల్, మార్చి 5: ఉప్పల్‌లోని ఎంఆర్‌సీ, ఎంయు కార్యాలయం, జడ్పీహెచ్ఎస్ ఉప్పల్ పాఠశాలను ఆర్జేడీ విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఎంఆర్‌సీ, పాఠశాల రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి ఎగ్జామ్ రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ లైఫ్ గోల్స్ సాధించాలని సూచించారు. అనంతరం మిడ్ డే మీల్స్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, హెచ్ఎం వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

బఫర్ జోన్‌లో మట్టి డంపింగ్

మేడ్చల్, మార్చి 5: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మేడ్చల్ నుంచి గౌడవెల్లికి వెళ్లే దారిలో సర్వే నెంబరు 1002లో ఉన్న బఫర్‌లో జోన్‌లో కొంత మంది మట్టిని డంప్ చేస్తున్నారు. గత కొంతకాలంగా పెద్ద ఎత్తున మట్టిని డంప్ చేస్తూ వచ్చారు. బుధవారం డంప్ చేసిన మట్టిని చదును చేసి, కబ్జా చేసే యత్నం చేస్తుండగా గుర్తించిన స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు కబ్జా ప్రయత్నాలను అడ్డుకున్నారు. వెంటనే ఆ స్థలం నుంచి డంప్ చేసిన మట్టిని తొలగించాలని హెచ్చరించారు.

మేడ్చల్-గౌడవెల్లి దారిలో డంప్ చేసిన మట్టి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి:ఎమ్మెల్యే



స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవానికి హాజరై కేక్ కట్ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

కాప్రా,మార్చి5: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్‌లో స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరై కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్,నాగేశ్వరరావు యాదవ్,శ్రీశైలం యాదవ్, నరేశ్‌చంద్రశేఖర్,మురళీరమణ చంద్రం మహిళా మండలి అధ్యక్షురాలు సుజాత భారతి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చర్లపల్లి: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ముందుకురావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని సోనియగాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాసరి కనకయ్య ఆధ్వర్యంలో కృష్ణారెడ్డిన గర్‌కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీవాసులు, నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు.కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి గౌడ్, అనిల్ ముదిరాజ్, పద్మారెడ్డి, కృష్ణ, అనంద్‌గౌడ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ పనులు పరిశీలన

డివిజన్ పరిధి కుషాయిగూడలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ పనులను వేగవంతం చేయాలని ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. కుషాయిగూడ మార్కెట్ వద్ద హనుమాన్ విగ్రహ నిర్మాణ ప్రతిష్ఠ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పనులను పరిశీలించారు.కార్యక్రమంలో ప్రతినిధులు మహేశ్‌గౌడ్, పద్మారెడ్డి, కృష్ణ, రమేశ్ చౌదరి, నిర్మాణ కమిటీ సభ్యులు చక్రపాణిగౌడ్, రవి, రాజు, కిశోర్, అంజయ్య, అనిల్, వెంకటేశ్,స్థానికులు పాల్గొన్నారు.

చెరువులను సుందరీకరిస్తా

ఉప్పల్: చెరువులను సుందరీకరించి,అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. దోమల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. చిల్కానగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే, కార్పొరేటర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు హాజరైనారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్,కొండల్ రెడ్డి, జగన్,నరసింహా, శేఖర్,శ్రీనివాస్, మహేందర్, బాలు, షాహనాజ్,సత్యవతి, శారద, మహ్మద్, ఎండీ షఫీ, సుందర్, బాలేందర్, నర్సింగ్,ప్రవీణ్, పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మేడ్చల్‌లోని ఓ పరీక్ష కేంద్రం వద్ద హాల్ టిక్కెట్లను తనిఖీ చేస్తున్న సిబ్బంది

మేడ్చల్‌కలెక్టరేట్/మేడ్చల్,మార్చి5: జిల్లాలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు ప్రథమ సంవత్సరం 69842 మంది విద్యార్థులు హాజరుకాగా, 1444 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మేడ్చల్ పట్టణ పరిధిలోని 6 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కేంద్రాల వద్ద ఎలాం టి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 383 మంది కి గాను 350 మంది హాజరయ్యారు. 11 మంది గైర్హాజరయ్యారు. రెడ్సన్ జూనియర్ కళాశాల కేంద్రంలో 207మందికి గాను 231 మంది, హయతి జూనియర్ కళాశాలలో 373 మందికి గాను 935 మంది, స్ఫూర్తి జూనియర్ కళాశాల కేంద్రంలో 340 మందికి గాను 313 మంది, ఎన్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో44 మందికి 420 మంది, జాగృతి జూనియర్ కళాశాలలో 237 మందికి 233 మంది హాజరయ్యారు.

మల్లికార్జుననగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు,సీపీఎం నాయకులు

పోచారం,మార్చి5: పోచారం మున్సిపాలిటీ కాచివానిసింగారంలోని మల్లికార్జునన గర్ కాలనీ సమస్యలు మున్సిపాలిటీ అధికారులు పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో కాలనీ వాసులు బుధవారం కమిషనర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కాలనీలో కొన్ని రోజులుగా తాగునీరు సరిగా సరఫరా కాకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించకపోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతుందని వివరించారు. కాలనీ వీధుల్లో పిచ్చిమొక్కలు పెరిగి అడవి ప్రాంతంలా తయ్యారైయ్యాయని కాలనీ వాసులు పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో ఇంటి పన్నులు చెల్లించాలని ప్రజలను వేధిస్తున్న బిల్ కలెక్టర్ వినోద్‌పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీ ఎం నాయకులు యాదయ్య,మండల కార్యదర్శి ఎన్.సబిత, మల్లికార్జుననగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

చర్లపల్లి, మార్చి5: చర్లపల్లి డివిజన్ కృష్ణారెడ్డినగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డినగర్‌లో కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పర్యటించి డ్రైనేజీ సమస్యలను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బస్తీలలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకొవడంలో విఫలమవుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ప్రతినిధులు కృష్ణ, అనిల్, చక్రపాణిగౌడ్, వినోద్ ముదిరాజ్, వెంకటేశ్,కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డినగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు

ప్రభుత్వం దిగి వచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం



సీఎంకు ఉత్తరాలను పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్, మార్చి 5: రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి చేసి పూర్వ వైభవం కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద సేవ్ గురుకుల్ ఉద్యోగంలో భాగంగా పూర్వవిద్యార్థి కొమ్మిడి జైపాల్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను స్పీడ్‌పోస్ట్ చేశారు. గురుకుల్ విద్యాలయాన్ని వెంటనే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రేమ్ కుమార్, వెంకటేశ్, మచ్చేందర్‌రెడ్డి, అహ్మద్, కాశయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్, మార్చి5: బోడుప్పల్ సరస్వతినగర్ ఫీడర్ పరిధిలో నెలకొన్న సమస్యను పరిష్కరించడానికి గురువారం మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు శ్రీనగర్ సరస్వతి నగర్, విజయపురి కాలనీ, శ్రీ లక్ష్మీనగర్, ఉదయ నగర్, అశోక్ నగర్, ప్రశాంత్ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్ వేణుగోపాల్ తెలిపారు.

కీసరలో 9న మెగా జాబ్‌మేళా

కీసర, మార్చి 5: ఈనెల 9న కీసరలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని మాజీ సర్పంచ్ మాధురి వెంకటేశ్ ముదిరాజ్ తెలిపారు. కీసరలోని కల్యాణమంటపంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామన్నారు. 18 నుంచి 33 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని అన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ డిప్లొమా అర్హత కల్గి ఉండాలని ఆసక్తి గల అభ్యర్థులు రెజ్యూమ్, ఆధార్, కార్డు, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

యంనంపేట్ చౌరస్తాలో విద్యార్థులువారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలు వివరిస్తున్న ఇన్‌స్పెక్టర్ వై.రవీందర్

ఘట్‌కేసర్,మార్చి5: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై. రవీందర్ అన్నారు.ఘట్‌కేసర్ పట్టణంలోని యంనంపేట్ చౌరస్తా వద్ద ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలపై సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్‌లు సయ్యద్ ఇబ్రహీం, పాండు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు

నేరేడ్‌మెట్, మార్చి 5: మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చొరవతో గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సుమారు కోటి రూపాయల నిధులతో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని చలపతి రెసిడెన్సీ దగ్గర 100 కే.వి.ఏ గోపాల్‌నగర్ గణేష్ టెంపుల్ దగ్గర 100 కే.వి.ఏ, అన్నపూర్ణ హౌసింగ్ సొసైటీ దగ్గర 100 కే.వి.ఏ, మిర్జాల్‌గూడ 100 కే.వి.ఏ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు, మరమ్మతులు నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నిధుల మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, విద్యుత్ ఏడీఈ చంద్రశేఖర్‌కు కార్పొరేటర్ సునీత రాముయాదవ్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటగోపాల్

శామీర్‌పేట,మార్చి 5: ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ గోపాల్ కోరారు. ఎల్ఆర్ఎస్‌పై బుధవారం బిల్ కలెక్టర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్‌కు8927 మంది దరఖాస్తు చేసుకోగా 1493 మంది దరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 187 దరఖాస్తుదారులు మాత్రమే ఫీజు కట్టారన్నారు. రుసుం చెల్లింపునకు పురపాలక సంఘం కార్యాలయంలో రెండు ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నిర్ణీత గడువులోగా చెల్లించిన వారికి 25శాతం రాయితీ పొందవచ్చన్నారు. పట్టణ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకునేలా సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు.

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డు కార్యాలయాల్లోని గ్రామాల్లో 2020 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకొన్న ప్లాట్ల యజమానులు ఈనెల31లోగా పూర్తి ఫీజు చెల్లించి 25శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు.దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని కీసర, యాద్గార్‌పల్లి, చీర్యాల్, తిమ్మాయిపల్లి, అంకిరెడ్డిపల్లి, నర్సంపల్లి తదితర గ్రామాల్లో దరఖాస్తు చేసుకొన్న ప్లాట్ల యజమానులకు ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు.

చికిత్స పొందుతూ కారు డ్రైవర్ మృతి

మల్కాజిగిరి, మార్చి5: మద్యం మత్తులో యాసిడ్ తాగి చికిత్స పొందుతూ కారు డ్రైవర్ మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... బాలసరస్వతీనగర్‌కు చెందిన బసవ రాజు(48) కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటా డు. ఇతనికి భార్య శశికళ ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం భార్య శశికళతో పాటు కూతు రు షాపుకు వెళ్లారు.బసవరాజు రోజు మాదిరిగానే మద్యం తాగి ఇంటికి వచ్చాడు. అనంతరం బసవరాజు మద్యం మత్తులో కిచెన్‌లో యాసిడ్ తాగి పడిపోయాడు. వెంటనే చికిత్స కోసం నిమిత్తం ప్రభుత్వ దావాఖానకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీకి తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ బుధవారం బసవరాజు మర ణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యూత్ పార్లమెంట్‌లో రిజిస్ట్రేషన్లు

ఉప్పల్, మార్చి 5 : యువజన క్రీడల మంత్రిత్వ శాఖ రూపొందించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో యువత పాల్గొనాలని ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా నోడల్ జిల్లాగా ఎంపికైందని, దీని పరిధిలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో సైతం ఉన్నాయని తెలిపారు. ఈనెల 9వ తేదీలోగా యువత ''మై భారత్ పోర్టల్'' ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయిలో 'వికసిత్ చేరుకోవడానికి మార్గాలు' అనే అంశంపై ఒక నిమిషం నిడివి కలిగిన వీడియోను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈనెల 9 తర్వాత లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే స్క్రీనింగ్‌లో 150 మంది యువతను ఎంపిక చేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పది మందిని రాష్ట్రస్థాయిలో పంపిస్తారని చెప్పారు. వివరాలకు ప్రశాంత్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ 9553355828, స్వప్న 7386987603 నంబర్లు సంప్రదించవచ్చని చెప్పారు.

యువకుడు అదృశ్యం



కృష్ణచక్ర (ఫైల్)

నేరేడ్‌మెట్, మార్చి 5: యువకుడు అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం ప్రకారం.. రాఘవేంద్రనగర్ కాలనీలో నివాసం ఉంటున్న పి.రాధాకృష్ణ తనయుడు పి. కృష్ణచక్ర (25) ఉంటున్నాడు. అయితే తల్లి నిరుపమతో ఇంటర్‌నెట్ వైఫై విషయంలో తల్లికి కుమారుడికి గొడవ జరిగింది. దీంతో కుమారుడు మనస్తాపం చెంది బుధవారం ఎవరికి చెప్పకుండా ఇంటినుంచి బయటికి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని చెప్పారు.

నిద్రలేమితో బాధపడుతూ

రజినీకాంత్‌రెడ్డి (ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 5: నిద్రలేమి సమస్యతో బాధపడుతూ మనోవేదనకు గురై ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి మల్కారం గుట్టల్లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కీసర మండల పరిధి తిమ్మాయిపల్లికి చెందిన రజినీకాంత్‌రెడ్డి(37), భార్య సంధ్య, ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తున్నాడు. స్థానికంగా వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. గత కొంత కాలంగా రజినీకాంత్‌రెడ్డికి నిద్రలేమి సమస్యతో బాధపడుతుండగా రెండేండ్ల క్రితం కౌన్సెలింగ్‌కు తీసుకెళ్ళారు. అప్పటి నుంచి మందులు వాడుతుండేవాడు. నాలుగు రోజుల నుంచి నిద్రమాత్రలు లేకపోవడంతో మానసిక క్షోభకు గురయ్యాడు. మంగళవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన రజినీకాంత్‌రెడ్డి రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో ఎన్నిసార్లు ఫోన్‌చేసిన స్పందించక పోవడంతో కీసర పోలీస్‌స్టేషన్‌లో భార్య సంధ్య ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోకేషన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టగా జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్కారం గుట్టల్లో శవమై కనిపించాడు. రజినీకాంత్‌రెడ్డి పక్కన పురుగుల మందు డబ్బాలతో విగతజీవిగా కనిపించాడు. ఘటనా స్థలానికి చేరుకు న్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. నిద్రలేని సమస్యతో బాధపడుతూ మానసిక వేధనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని భార్య సంధ్య పోలీసులకు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్, నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

పట్టుబడిన పేకాటరాయుళ్లు

ఘట్‌కేసర్,మార్చి5: గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 8మంది పేకాటరాయలను అరెస్టు చేసి నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని ఓ ఇంట్లోగుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో ఘట్‌కేసర్ పోలీసులు దాడి చేసి భువనగిరి చెందిన పసుపులేటి శ్రీకాంత్, దమ్మాయిగూడకు చెందిన కావడి ప్రసాద్, కుషాయిగూడకు చెందిన పాముల శివయ్య, కొండాపూర్‌కు చెందిన పి.రవి, కొత్తకోటకు చెందిన ఆకులసాయి కృష్ణ, రాంపల్లి కి చెందిన పిట్టలరాజు, ఘట్‌కేసర్‌కు చెందిన విజయ్ ప్రసాద్, ప్రశాంత్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 26,430 నగదు, 8మొబైల్ ఫోన్ లు, ప్లేయింగ్ కార్డ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడు, నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీకాం, బీబీఏ, బీఏ, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్, బీబీఏ లాజిస్టిక్స్, బీబీఏ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్, బీబీఏ ఫ్యాషన్ డిజైన్ మేనేజ్‌మెంట్, బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ మూడు, అయిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని ఎంపీకి ఆహ్వానం

ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

రామంతా పూర్,మార్చి 5: దేవాదాయ శాఖ అధీనంలో ఉన్న రామంతపూర్ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ బుధవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి విజయ భారతి , చైర్మన్ కోట్ల నరసింహా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి శ్రీనివాస చార్యులు ,దేవస్థానం కమిటీ సభ్యులు సత్తయ్య, భాస్కర్ బాబు ,మహేశ్ సిబ్బందిశంకర్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జా

బోడుప్పల్, మార్చి 5: బోడుప్పల్ నరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో రాత్రి రాత్రే అక్రమ నిర్మాణాలు చేస్తూ భూ బకాసురులు యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారు. సర్వే నంబర్ 63/1 లోని ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని 1200 చదరపు గజాల కోట్ల విలువచేసే స్థలం ఉంది. కాగా బీఎస్సీ నాయకుడు బాల స్వామి తన మామ పేరుతో పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేయాలని రెండు నెలల క్రితం యత్నించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు బోడగళ్ల సదానంద్ కలెక్టర్,